నమస్తే తెలంగాణ

## ఢిల్లీ గులాంలకు సలాం కొడితే
# కష్టాలు తప్పవు

- ఓటుకు నోటు దొంగ, 420 రేవంత్‌రెడ్డిని నమ్మొద్దు
- పేదల కష్టాలను దూరం చేసిన కేసీఆర్‌కు అండగా నిలవాలి
- మానుకోటను అభివృద్ధి చేసిన శంకర్‌నాయక్‌ను ఆశీర్వదించాలి
- వెయ్యి ఓట్ల మెజార్టీ ఇస్తే మట్టెవాడను దత్తత తీసుకుంటా..
- గూడూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతిరాథోడ్
- మా ఓట్లన్నీ కారు గుర్తుకేనని ఫ్లెక్సీని ప్రదర్శించిన బొద్దుగొండ గ్రామస్తులు



ఆదివాసీల వేషధారణలో విజయఢంకా మోగిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

గూడూరు, నవంబర్ 16 : ఢిల్లీ గులాంలను నమ్మితే భవిష్యత్‌లో కష్టాల పాలవుతామని, 420 రేవంత్‌రెడ్డి ఓటు నోటుకు దొంగని, వారి మాటలు నమ్మొద్దని మంత్రి సత్యవతిరాథోడ్, బీఆర్‌ఎస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం వారు మండలంలోని బొద్దుగొండ, కొల్లాపురం, ఎర్రకుంటతండా, మట్టెవాడ, హనుమాన్‌తండా, ఊట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొద్దుగొండ గ్రామంలో సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఆదివాసీలు వారికి సంప్రదాయ నృత్యంతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఓట్లన్నీ కారు గుర్తుకేనని గ్రామస్తులు స్వయంగా బ్యానర్‌ను ప్రదర్శించారు. అనంతరం కొల్లాపురం గ్రామంలో సర్పంచ్ పిన్నింటి సుధాకర్, మట్టెవాడ, ఊట్ల, హనుమాన్‌తండా గ్రామంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు కాసీం ఆధ్వర్యంలో మంత్రి సత్యవతి, ఎమ్మెల్యేకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. ఇన్ని రోజులు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోని ఢిల్లీ గులాంలు.., నేడు ఓట్లు అడుక్కునేందుకు గ్రామాల మీద పడ్డారని, వారి మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. అనేక సంక్షేమ పథకాలతో పేదల కష్టాలను దూరం చేసిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు. రైతుల కష్టాలు తెలియని రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ చాలంటూ రైతుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఓటుకు నోటు కేసులో జైలుకు పోయిన ఓ 420.. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఉండడం దురదృష్టకరమన్నారు. ఆనాడు మహిళల తాగునీటి కోసం కిలోమీటర్ల కొద్ది నడిచి వెళ్లి పడరాని పాట్లు పడ్డారని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పుణ్యమాని నేడు శుద్ధి చేసిన జలాలు మన ఇంటి ముందుకే వస్తున్నాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోసం సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నాలు, ముట్టడీలు ఉండేవని, నేడు రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నదని నిజం కాదా.. ప్రజలు ఆలోచించాలన్నారు. పక్క రాష్ట్రంలో 5 గంటల కరెంట్, రూ.700 పింఛన్ ఇచ్చే కాంగ్రెస్.., మన రాష్ట్రంలో 24 గంటల విద్యుత్, రూ. 4వేల పింఛన్ ఇస్తమంటే ప్రజలు నమ్మరని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు ఏటా రెండు పంటలు పండించి ఆర్థికంగా బలోపేతమవుతున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో రాగా నే రైతులకు రూ.16వేల రైతుబంధు, మహిళలకు నెలకు రూ.3వేలు, గృహలక్ష్మి, ఆసరా పింఛన్లు రూ. 5వేలకు పెంచుతామన్నారు. మట్టెవాడ గ్రామంలో బీఆర్‌ఎస్‌కు వెయ్యి ఓట్ల మెజార్టీ ఇస్తే గ్రామాన్ని తాను స్వయం గా దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామన్నారు. ఈ ప్రాంత పోడు రైతుల కోసం సీఎం కేసీఆర్‌తో కొట్లాడి వేలాదిమందికి పట్టాలు ఇప్పించినట్లు తెలిపారు. జిల్లా సాధించి, మెడికల్, ఇంజినీరింగ్, హార్టికల్చర్ యూనివర్సిటీ తెచ్చిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖాసీం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, బోడ కిషన్, సర్పంచ్‌లు పిన్నింటి సుధాకర్‌రావు, ఈసం సంధ్యాసూర్యనారాయణ, జోతి హుమ్లా, సపావట్ రాజు, ఎంపీటీసీ గుర్రం కవిత, ప్రవళిక, నాయకులు రేగా వెంకటేశ్వర్లు, యాకయ్య, రామారావు, గజ్జి యాకయ్య, కతార్‌సింగ్, నర్సింహనాయక్, వెంకటేశ్, బోడ ఎల్లయ్య, నవీన్, అశోక్, యాకూబ్‌పాష, షాబొద్దీన్ పాల్గొన్నారు.

# రెడ్యానాయక్ కాదు.. రోడ్ల నాయక్

- ఇక్కడ ఉన్నన్ని రోడ్లు మరెక్కడా లేవు
- నియోజకవర్గ ప్రజలే ఆయన బలం..బలగం
- రెడ్యానాయక్ నా తండ్రి అని చెప్పేందుకు గర్వపడుతున్నా..
- ఈ ఎన్నికల్లో .. భారీ మెజార్టీ ఇవ్వాలి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే వృథా అవుతుంది..
- ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత
- బీఆర్‌ఎస్ గెలిస్తేనే సంక్షేమం నిలుస్తుంది
- డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్



ర్యాలీలో మాట్లాడుతున్న ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత

కురవి, నవంబర్ 16 : 'రెడ్యానాయక్ వంటి నిజాయితీ గల నాయకుడు నా తండ్రి అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నా..ఆయనకు కుటుంబం..బంధువులతో పనిలేదు.. మా ఇంటికి చుట్టపు చూపుగా హైదరాబాద్‌కు వచ్చినా నియోజకవర్గ పనులే తప్ప.. మరో ధ్యాస ఉండదు.. నియోజకవర్గ ప్రజలే ఆయన బలగం...బలం.. రెడ్యానాయక్‌కు ఇవి చివరి ఎన్నికలు.. ఎన్నడూ ఊహించనంత మెజార్టీతో గెలిపించాలి' అని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. కురవి మండలంలో మూడో రోజు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జగ్యాతండా, మొగిలిచర్ల, పిల్లిగుండ్లతండా, తాట్యాతండా, కొత్తూరు(జీ), బంచరాయితండా, బంగారిగూడెం, చౌలాతండా, గుండ్రాతిమడుగు(స్టేషన్), పోలంపల్లితండా, బాలుతండా, హరిదాస్‌తండా, హర్యతండా, రాజోలు గ్రామాల్లో పర్యటించారు. ఆయా తండాలు, గ్రామాల్లో గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ దేశంలోని లేని అనేక సంక్షేమాలను అమలు చేస్తున్నారని అన్నారు. 'మన తండాలో మన రాజ్యం' నినాదాన్ని గుర్తించిన మహానీయుడని, ఓటుతో రుణం తీర్చుకోవాలన్నారు. మన గెట్టు దాటి పక్క గెట్టోన్నే రానివ్వమని.. అసోంటిది మన ఊరు, మన పల్లె కాదు.. పక్క జిల్లా వ్యక్తిని తీసుకొస్తే మొదటికే మోసం వస్తుందన్నారు. మీ ఎమ్మెల్యే అభ్యర్థి పక్కా లోకల్ అని, ఆయన చివరి శ్వాస కూడా నియోజకవర్గంలోనే ముగుస్తుందన్నారు. మా నాన్నకు మరో వ్యాపకం లేదని, కుటుంబం కూడా మీరేనన్నారు. అంతటి నాయకుడి చివరి ఎన్నికలకు ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. సీఎం కేసీఆర్ మహిళల పక్షపాతి అని మ్యానిఫెస్టోను చూస్తే తెలుస్తుందన్నారు. సౌభాగ్యలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.మూడు వేలు, రూ.400 గ్యాస్ సిలిండర్, కల్యాణలక్ష్మి పథకం, కేసీఆర్ కిట్ వంటి పథకాలు వారి కోసమేనన్నారు. ఇప్పుడున్న రూ.2వేల పింఛన్‌ను మళ్లీ అధికారంలోకి రాగానే రూ.5వేలు చేస్తామన్నారు. రైతు బీమా వంటి పథకం భూమిలేని నిరుపేదలకు అందాలనే లక్ష్యంతో బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పాలన మనకు తెలియనిది కాదని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కాటేస్తదన్నారు. ప్రాణాలను అడ్డుపెట్టి రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్‌ను ప్రజలు మరిచిపోవద్దన్నారు. మా నాన్నను రెడ్యానాయక్‌గా కాకుండా రోడ్లనాయక్‌గా అంటారని, మన నియోజకవర్గంలో ఉన్నన్ని రోడ్లు మరెక్కడా లేవన్నారు. మీ కోసం పరితపించే నాయకుడిని మరిచిపోవద్దన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో మీకిచ్చిన హామీలను నెరవేర్చానని, ఈ ఎన్నికలే నాకు చివరివన్నారు. అక్కడక్కడా మిగిలిపోయిన పనులను పూర్తిచేస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని, అప్పుడే సంక్షేమ పథకాలు నిలుస్తాయన్నారు. 3 గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ కావాలో.. రైతును కంటికి రెప్పలా కాపాడుకునే బీఆర్‌ఎస్ కావాలో రైతులే తేల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా బజ్జూరి పిచ్చిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కో ఆర్డినేటర్ ముండ్ల రమేశ్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, భరద్వాజ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి, అనిత, రామచంద్రయ్య, గణేశ్, గీత, నరేశ్, లాలు, నరహరి, నెహ్రూ, బోడ శ్రీను, రమేశ్‌రాథోడ్, శంకర్, పులి, వెంకట్యా, కట్ల సుమలతాకర్ణాకర్, జీవన్, శరత్, మస్తాన్, విష్ణువర్ధన్, యాదగిరి, సూర్య, దీపక్, వీరన్న, లాలు, విజయ్, శోభన్‌బాబు, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.




బయ్యారం: ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే
# కటిక చీకట్లే..

- బీజేపీ , కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం
- బీఆర్‌ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్
- బయ్యారం మండలంలో విస్తృత ప్రచారం

బయ్యారం, నవంబర్ 16 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కటిక చీకట్లు తప్పవని బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియనాయక్ అన్నారు. గురువారం ఆమె బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం, చర్లపల్లి, ఇరుసులపురం, రామచంద్రాపురం, మొట్లతిమ్మాపురం, అల్లిగూడెం గ్రామాల్లో మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఊకె అబ్బయ్యతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల వేళ మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మి మోసపోవద్దన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే వారికి ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పాటు పడుతుంటే కాంగ్రెస్, బీజేపీ మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుండగా, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయనికి మూడు గంటల కరెంట్ చాలని, 24 గంటలు అవసరం లేదని, రైతుబంధు దుబారా అంటూ మాట్లాడుతున్నారని, వారికి ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని, కటిక చీకట్లు తప్పవన్నారు. గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని, వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గ్యారెంటీలు ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ఎంతో కృషి చేస్తున్నదని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టిందన్నారు. జరిగిన అభివృద్ధిని చూడకుండా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూడడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయన్నారు. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు , డీసీబంధు , మైనారిటీబంధు , రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, డబుల్ బెడ్రూం ఇండ్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, రూ.5 లక్షల కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకు రూ.3వేలు వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే మరోమారు బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాత గణేశ్, ఎంపీపీ చేపూరి మౌనిక, పీఏఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు బానోత్ మురళీకృష్ణ, రైతుబంధు జిల్లా సభ్యుడు సోమిరెడ్డి, ఎంపీటీసీ కవిత, నాయకులు ఏనుగుల ఐలయ్య, బానోత్ లక్ష్మణ్, బానోత్ శ్రీను, రేపాకుల వెంకన్న (ఆర్వీ), జర్సుల శ్రీను, చెరుకుపల్లి రవి పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, కార్యకర్తలు